

ప్రజాజ్యోతి

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

మంగళవారం 15 జూలై 2025 పేజీలు : 10


## ప్రమాదం నుండి బయటపడిన విద్యార్థులు

### స్కూల్ బస్సు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో బైక్లను ఢీకొన్న బస్సు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 14: గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజా మండల పట్టణం నుండి సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో ప్రైవేట్ స్కూల్ బస్ స్కూల్ విద్యార్థులతో ఆయా గ్రామాలకు విద్యార్థులను వదలడానికి వెళుతున్న సమయంలో తెలంగాణ చౌరస్తాలో బైకుల పైకి దూసుకెళ్లిన నవభారత్ హై స్కూల్ బస్సు.స్కూల్ బస్సు బ్రేకులు ఫెయిల్ అవడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుంది.స్కూల్ విద్యార్థులకు పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు అక్కడున్నటువంటి ప్రజలు.అక్కడ ఉన్నటువంటి ప్రజలు మాట్లాడుతూ స్కూల్ బస్సు యొక్క బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో బైక్ల మీదకి వెళ్లడం జరిగింది.

# మూతబడ్డ 'ఎత్తిపోతల' భవనం కూల్చివేత

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ 2వ ఎత్తిపోతల పథకం భవనాన్ని ఓ రైతు ఆదివారం ఉదయం కూల్చివేశాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా.. గుడెబల్లూర్ ఎత్తిపోతల పథకంలోని 2వ ఎత్తిపోతల పథకం 20, 25ఏళ్లుగా ఉపయోగంలేక మూతపడింది. అప్పట్లో ఐడీసీ వారు నిర్మించిన ఈ భవనంలో మోటర్లు, ఇతర పంపింగ్ సామగ్రిని ఉంచేవారు. కాలక్రమేణ భవనం మూతపడడంతోపాటు శిథిలావస్థకు చేరింది. కాగ ప్రతినిత్యం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన యువకులు అక్కడ మద్యం తాగేందుకు అడ్డాగా మార్చుకున్నారు. ఇది గమనించిన ఆ భవనం పక్కన ఉన్న పొలం రైతు హుస్సేన్ పోకిరీల బాధనుంచి తప్పించుకునేందుకు ఆ భవనాన్ని జేసీబీ సహాయంతో కూల్చివేశాడు. ఈ విషయం తెలుసుకున్న ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు శివరాజ్, ఆయకట్టు రైతులు స్థానిక పోలీస్‌స్టేషన్, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికార ప్రభుత్వం సాగునీటికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుండడంతో ఈ మూతపడ్డ ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించేందుకు ఓవైపు తాము కృషిచేస్తుంటే ఇప్పుడిలా భవనం కూల్చివేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చెందిన భవనాన్ని ఇష్టానుసారం కూల్చివేసిన వ్యక్తితో పాటూ జేసీబీనీ సీజ్ చేయాలని, అలాగే డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై సోమవారం ఇరిగేషన్ అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించి తగిన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోండి



అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో బి.సి కాలనీలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకొని,ప్రహరీ కంచెను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పృధ్విరాజ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డిటిఎఫ్ అంబేద్కర్ యువజన సంఘం బుడగ జంగాల హక్కుల పోరాట సంఘాల వంటి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీసీ కాలనీలోని బుడగ జంగాలకు చెందిన పేద పిల్లల ఆందోళన కార్యక్రమాల ఫలితంగా ...

### కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కోసం నోట్లు ఇస్తుంటే..

# కెసిఆర్ వరి నాట్ల కోసం నోట్లు ఇచ్చారు



నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు, మక్తల్ నియోజకవర్గంలోని రైతుల నీటి సమస్యపై తెలంగాణా రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పై రాష్ట్ర ప్రభుత్వంపై సంచల వాఖ్యలు చేశారు. ,ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో నెల రోజుల నుండి క్రిష్ణా నదికి వరద వస్తున్న సంగంబండ ప్రాజెక్టుకు నీటిని ఎందుకు నింపలేదనీ,గ్రామ చెరువులు ఎందుకు నింపలేదనీ,మక్తల్ నియోజకవర్గ ప్రాంత రైతులు అయోమయంలో ఉన్నారని రాష్ట్రానికి ఒక బాధ్యత మంత్రి వాకిటి శ్రీహరి తనకు వచ్చిన మంత్రి పదవిపై చిన్న చూపుగా మాట్లాడం సరైంది కాదని,గత ప్రభుత్వ హాయంలో జరిగిన గొర్రెల పంపిణీలో అవకతవక జరిగాయని అనడం సరైంది కాదనీ,ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గొల్ల కురుమ, కుర్వ యాదవ్ లు లబ్దిపొందారనీ, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పైన చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్**

**కల్వకుర్తి,జులై 14 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జిల్లా జాగృతి అధ్యక్షులు దారమొని గణేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేక గౌరవంతో మహిళలను బతుకమ్మగా,గౌరమ్మ, ఇంటి దేవతల పోల్చుకునే మన తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మని తన తలపై ఎత్తుకొని దేశ, విదేశాలకు బతుకమ్మని మన తెలంగాణ సంస్కృతి ,సాంప్రదాయాలని పరిచయం చేసి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మహిళలను ఏకం చేసి ఉద్యమంలో ఉద్యమకారులతో సమానంగా మహిళలను ఉద్యమంలో తీసుకువచ్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పాటుపడిన ఉద్యమకారిని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత పైన తెలంగాణ ఆడవారి పట్ల తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే తెలంగాణ రాష్ట్ర మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని దారమోని గణేష్ డిమాండ్ చేశారు.మొన్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పైన కంచం ,మంచం అనే తీవ్ర పదజాలంతో వ్యక్తిగత



విమర్శలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ ని తన ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేసి వెంటనే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు క్షమాపణ చెప్పడంతో పాటు యావత్ తెలంగాణ మహిళలకి మళ్ళీ ఇలాంటివి మాట్లాడకుండా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, పెరుమాళ్ళ కృష్ణ, శ్రీను, సన్నీ, నాగరాజు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కార్యాలయం పై దాడి హేమమైన చర్య

**బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు మేకల రాజేందర్**

**కల్వకుర్తి, జులై 14 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న న్యూ న్యూస్ కార్యాలయం పై కవిత అంచర్లు దాడి చేయడం హేమమైన చర్యగా బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షుడు మేకల రాజేందర్ అన్నారు. కల్వకుర్తిలో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు బీసీ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని కవిత 42 శాతం రిజర్వేషన్లపై సంబరాలు జరుపుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఒక సభలో కవిత గురించి మాట్లాడుతూ తెలంగాణలో సర్వసాధారణంగా ఉన్న ఒక సామెతను ఉటంకిస్తూ చెప్పడం జరిగిందన్నారు ఒకవేళ ఆ సామెత వల్ల బాధపడితే నిరసన తెలియజేయాలన్నారు ప్రజాస్వామ్యబద్ధంగా ఏదైనా చేసే హక్కు కవితకు ఉందని కానీ తన కార్యకర్తలను ఉసగొల్పి తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడం రక్తసిక్తమైన పరిస్థితి బీభత్సం చేయడం ఎంతో బాధగా ఉందన్నారు రాబోయే కాలంలో బీసీ లందరూ ఏకమైతారేమోని బాధతో భయంతో దాడి చేసినట్లుగా తెలంగాణ బీసీ సమాజం గ్రహిస్తుందని ఈ హేయమైన దాడిని కల్వకుర్తి బీసీ సప్లై సాధన కమిటీ కల్వకుర్తి ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యను పారదర్శకంగా విచారణ చేసి చట్టపరంగా ఎమ్మెల్సీ కవితను తెలంగాణ జాగృతి కార్యకర్తలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. 42 బాట స్థానిక సంస్థల్లో తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇవ్వడం స్వాగతిస్తూనే చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరుతున్నామన్నారు ఈమధ్య మీడియాపై కూడా విచ్చలవిడిగా దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా ప్రధాన కార్యదర్శి గోపాల్, నాయకులు సదానందం గౌడ్, రమేష్ బాబు, శీను, సైదుల్ యాదవ్, శంకరాచారి, మల్లేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ వర్సెస్ ప్రకాష్ రాజ్

**బెంగళూరు :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ లేటెస్ట్ కామెంట్స్ సోషల్ మిడియాలో ప్రకంపనలు రేపుతున్నాయి. హిందీని రాజభాష అన్న పవన్ కళ్యాణ్.. దాన్ని ఆదరిస్తే తప్పేంటని అన్నారు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు సమర్దిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. నటుడు ప్రకాష్ రాజ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ కి ఘాటైన కౌంటర్ ఇచ్చారు.గచ్చిబౌలి స్టేడియం వేదికగా 'రాజభాష విభాగం స్వర్ణోత్సవ సమ్మేళం' జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆయన తన ప్రసంగంలో తెలుగు భాష తల్లి అయితే? హిందీ పెద్దమ్మ వంటిది. మాతృభాష ఇంట్లో కుటుంబ సభ్యులతో మాట్లాడుకోవడానికే, బయటకు వెళితే హిందీ భాష కావాలి అన్నారు. తెలుగు చిత్రాలు హిందీలో ఆదరించబడుతున్నాయి. అలాంటప్పుడు హిందీని మనం ఆదరిస్తే తప్పేంటి.. అని చెప్పుకొచ్చారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలు హిందీని నిర్బంధం చేయడాన్ని వ్యతిరేకిస్తున్న క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చర్చకు తెరలేపాయి.పవన్ కళ్యాణ్ హిందీ భాషను సమర్ధిస్తూ చేసిన కామెంట్స్ పై సోషల్ మిడియాలో చర్చ మొదలైంది. బీజేపీ పార్టీకి పూర్తి అనుకూలంగా మారిన పవన్ కళ్యాణ్.. వారిచ్చిన స్క్రిప్ట్ ఫాలో అవుతున్నారని, గతంలో ఈయనే గో బ్యాక్ హిందీ అనే నినాదం చేశాడంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తప్పుబట్టాల్సిన అవసరం లేదు. హిందీ నేర్చుకోవడం వలన వచ్చిన నష్టం ఏమీ లేదు. నార్త్ ఇండియాలో సౌత్ విద్యార్థులు, ఉద్యోగులు హిందీ రాక పడే బాధలు తెలిస్తే ఇలా మాట్లాడరు.. అంటూ పవన్ కళ్యాణ్ కి కొందరు మద్దతు ప్రకటిస్తున్నారు.కాగా పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై నటుడు ప్రకాష్ రాజ్ స్పందించారు. ట్విట్టర్ ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పై ఘాటైన విమర్శలు చేశాడు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ కి సంబంధించిన వీడియో షేర్ చేసిన ప్రకాష్ రాజ్? 'మరీ ఈ రేంజ్ కి అమ్ముకోవడమా.. ఛీ ఛీ' అని కామెంట్ పోస్ట్ చేశాడు. బీజేపీ పార్టీకి పవన్ కళ్యాణ్ తొత్తుగా మారాడనే అర్థంలో ప్రకాష్ రాజ్ అసహనం వ్యక్తం చేశారు. ప్రకాష్ రాజ్ ట్వీట్ వైరల్ గా మారిందిగతంలో కూడా పలుమార్లు పవన్ కళ్యాణ్ రాజకీయ నిర్ణయాలను ప్రకాష్ రాజ్ వ్యతిరేకించారు. బీజేపీ విధానాలతో పూర్తిగా విభేదించే ప్రకాష్ రాజ్.. ఆ పార్టీతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తూ ఉంటారు. ఒక శాతం ఓటు బ్యాంకు లేని బీజేపీతో పవన్ కళ్యాణ్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముందని గతంలో ప్రకాష్ రాజ్ విమర్శలు గుప్పించారు. ఇక తిరుమల లడ్డు వివాదంలో సైతం పవన్ కళ్యాణ్-ప్రకాష్ రాజ్ మధ్య మాటల యుద్ధం నడిచింది.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలలో తిరగనివ్వరు

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు**

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్**



**కల్వకుర్తి జులై 14(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలలో తిరగనివ్వరని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ పత్రికా ప్రకటనలు తెలిపారు. నిన్న పాత్రికేయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని శంకుస్థాపన చేసిన పనులకే మళ్ళీ కొబ్బరికాయలు కొట్టిన నాయకులను ప్రశ్నించినందుకు మాజీ ఎమ్మెల్యేను కల్వకుర్తిలో తిరగనివ్వమని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు ఈరోజుల్లో ఒకసారి గెలవడమే గగనమైన కల్వకుర్తి లాంటి చైతన్యమైన నియోజకవర్గంలో అభివృద్ధి చేయని నాయకుడు అయితే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచేవాడా అని ప్రశ్నించారు ప్రజలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలలో తిరగనివ్వరని వారు గుర్తించుకోవాలన్నారు ఎన్నికల హామీలు ఆడబిడ్డలకు తులం బంగారం స్కూటీలు మహిళలకు 2500 రూపాయల లాంటి హామీలను నెరవేర్చనందుకే మీ కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో తిరగనివ్వరని గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్ సైదులు గౌడ్, తాహెర్ అలీ, సీనియర్ నాయకులు ముత్యాల రమేష్ నాగేష్ గౌడు ఉన్నారు.

## కేసులు మీద కేసులు

**తిరుపతి :** ప్రభుత్వ అండదండలతో రెచ్చిపోతారా?! విచ్చలవిడిగా కేసులు పెడతారా?! మీరు మాపై కేసు మీద కేసు రాస్తే? మేం తప్పక ఇస్తాం రివర్స్ డోసు అంటున్నారు వైసీపీ నేతలు. చట్టబద్ధంకాని కేసులను చట్టబద్ధంగానే తేల్చుకుంటామంటూ సవాల్ చేస్తున్నారు. ప్రైవేట్ కేసులు వేసి ఓవైపు ప్రభుత్వం, మరోవైపు అధికారుల పని పడతామంటున్నారు?! అసలింతకీ ఈ ప్రైవేట్ కేసులంటే ఏంటి?? వాటి ఇంపాక్ట్ ఎలా ఉంటుంది?? ఇదే అంశం ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది.మాజీ సీఎం జగన్ వరుస పర్యటనలపై రాజకీయ రచ్చ ఏరేంజ్‌లో అయితే నడుస్తోందో? కేసులు కూడా అదే స్థాయిలో నమోదవుతున్నాయి?! అంతకుముందు గుంటూరు, మొన్నామధ్య పల్నాడు, లేటెస్ట్‌గా బంగారుపాళ్యం పర్యటనపైనా కేసులు ఫైల్ అవ్వడం చర్చనీయాంశమైంది. జగన్ పర్యటనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించడంతోపాటు పూర్తిగా ఆంక్షలు ఉల్లంఘిస్తున్నారంటూ కేసులు మీద కేసులు నమోదవుతున్నాయి. వైసీపీ కీలక నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలపైనా కేసులు ఫైల్ అయ్యాయి. అంతేకాదు పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో సింగయ్యను జగన్ కారు ఢీకొట్టిందంటూ జగన్‌పైనా కేసు నమోదవ్వడంపై భగ్గుమన్న వైసీపీ నేతలు రివర్స్ ఎటాక్‌కి రెడీ అయిపోయారు.సంబంధం లేని వాళ్లందరిపై కూటమి ప్రభుత్వం కేసులు పెడుతోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు? తప్పు ఎవరిదైనా తమ నేతలపైనే కేసులు పెడుతున్నారంటూ ఆగ్రహిస్తున్నారు. అలాంటి వాటికి వైసీపీలో భయపడే వాళ్లు ఎవరూ లేరంటూనే? ప్రైవేట్ కేసులతో ప్రభుత్వ పెద్దలు, ప్రభుత్వ అధికారుల పని పడతామంటున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కోసం నోట్లు ఇస్తుంటే.. కెసిఆర్ వరి నాట్ల కోసం నోట్లు ఇచ్చారు

-మంత్రి నియోజకవర్గంలో అడ్మినిస్ట్రేషన్ జీరో: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 14 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు, మక్తల్ నియోజకవర్గంలోని రైతుల నీటి సమస్యపై తెలంగాణా రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పై రాష్ట్ర ప్రభుత్వంపై సంచల వాఖ్యలు చేశారు. ,ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో నెల రోజుల నుండి క్రిష్ణా నదికి వరద వస్తున్న సంగంబండ ప్రాజెక్టుకు నీటిని ఎందుకు నింపలేదనీ,గ్రామ చెరువులు ఎందుకు నింపలేదనీ,మక్తల్ నియోజకవర్గ ప్రాంత రైతులు అయోమయంలో ఉన్నారని రాష్ట్రానికి ఒక బాధ్యత మంత్రి వాకిటి శ్రీహరి తనకు వచ్చిన మంత్రి పదవిపై చిన్న చూపుగా మాట్లాడం సరైంది కాదని,గత ప్రభుత్వ హాయంలో జరిగిన గొర్రెల పంపిణీలో అవకతవక జరిగాయని అనడం సరైంది కాదనీ,ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గొల్ల కురుమ, కుర్వ యాదవ్ లు లబ్ధిపొందారనీ, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో కొడంగల్ కు నీటినీ తరలించే ప్రసక్తే లేదని కేవలం మక్తల్ నియోజకవర్గం వరకు మాత్రమే నీటిని వాడుకోవడానికి ఒప్పుకుంటామని, మా ప్రాంత ప్రజల కడుపు కొట్టి నీళ్ళు తీసుకోపోతే చూస్తూ ఊరుకోం. మీకు చేతనైతే క్రిష్ణా నది నుండి ట్యాపింగ్ చేసి నీరు తీసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ అంటే దోచుకుపోవడమేనా 60 ఏండ్లు దోచుకున్నారనీ పది సంవత్సరాలు పరిపాలించిన కేసీఆర్ ను చూసి నేర్చుకోవాలన్నారు. ముందు 2005 లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మక్తల్ నియోజకవర్గంలో 49,000 ఇండ్లు మంజూరు చేయించానని, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులు మాత్రమే ఇస్తున్నారనీ, పేద ప్రజలకు అందడంలేదనీ, మంత్రికి చేతనైతే మక్తల్ కు ఐఐటి, మెడికల్ కాలేజీ లు తీసుకురావాలనీ నీవు కాంగ్రెస్ పార్టీ లో 30సంవత్సరాల సీనియర్ అని చెప్పుకుంటున్నావు, మంత్రి గతంలో ఎన్ని పార్టీలు మారాడో చిట్టా మొత్తం బయట పెడతనని, ప్రజారాజ్యం పార్టీలో టికెట్ దక్కక పోవడంతో మళ్ళీ కాంగ్రెస్ లోకి వచ్చావనీ,గతంలో కాంగ్రెస్ జడ్పీటీసీగా ఉంటూ హరీష్ రావ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరావనీ, నీకు మంత్రి వచ్చింది నీ పలుకుబడికి నీ సీనియర్టీకి రాలేదనీ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ ముదిరాజ్ సామాజిక ప్రాతిపదికన వచ్చిందన్నారు. ప్రస్తుతం మీరేమో స్థానిక ఎన్నికల ఓట్ల కోసం నోట్లు ఇస్తున్నారు అదే కేసీఆర్ అయితే వరి నాట్ల కోసం నోట్లు ఇచ్చారనీ, రైతుకు భరోసాగా ఉండే రైతు భీమా పథకాన్ని మొత్తానికే మూసేశారనీ, 18 నెలల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కరెంట్ సరఫరా కొరత తీవ్రంగా ఉందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రైతుల ఆత్మహత్యలు ప్రారంభయ్యాయని, హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనీ, రాష్ట్రంలో పేద ప్రజలు బాగుపడుతుంటే ప్రభుత్వం ఓర్చుకోలేకపోతుందనీ, బిఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తే అక్రమ కేసులు పెడితే, ఊరుకునే ప్రసక్తే లేదనీ, మక్తల్ నియోజకవర్గంలో పారిశుధ్యం పేరుకుపోయింది అడిగేనాధుడే లేడనీ, మంత్రి ఉన్న మక్తల్ నియోజకవర్గంలో అడ్మినిస్ట్రేషన్ జీరో అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇట్టి మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహా గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు చిన్న హనుమంతు, మైహిమూద్, ఎన్ బి నరసింహ నాయుడు, అన్వర్, మన్నన్, కృష్ణ, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

# 5 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

- ఎమ్మెల్యే చూపిన ప్రత్యేక చొరవతో బాధిత కుటుంబానికి భరోసా



**వనపర్తి ప్రతినిధి, జులై 14 (ప్రజా జ్యోతి):** ఆపద ఎంత పెద్దదైన తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చి ఆ కుటుంబానికి పెద్ద కొడుకుల బాధ్యత వహించడం ఆయన నైజం అని చెప్పొచ్చు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేద ప్రజలకు అండగా నిలబడుతూ వారి కుటుంబాలలో పెద్ద కొడుకు పాత్ర పోషిస్తున్నాడని చెప్పడానికి ఇదొక చక్కటి ఉదాహరణ. రేవల్లి మండలం నాగపురం గ్రామానికి చెందిన కల్వకోలు సత్యం కుమారుడు శ్రీశైలం తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్యం అందించేందుకు తమ ఆర్థిక స్తోమత సరిపోద్దంటూ వారి కుటుంబ సభ్యులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని కలిసి తమకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఆసుపత్రి వర్గాలతో మాట్లాడి వారికి పూర్తిస్థాయిలో వైద్యం అందించేందుకు కావలసిన ఎల్ఓసి మంజూరు చేయుటకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఎమ్మెల్యే చూపిన ప్రత్యేక చొరవతో ఆ బాధిత కుటుంబానికి రూ 5 లక్షల ఎల్ఓసి మంజూరయ్యింది. ఈ క్రమంలో మంజూరైన 5లక్షల ఎల్ఓసిని సోమవారం హైదరాబాదులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే స్వయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మా కుటుంబానికి అండగా నిలిచి పెద్ద మొత్తంలో 5 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, కే బి నాయుడు, సురేందర్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జులై 14 (ప్రజా జ్యోతి):** నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి జన్మదిన సందర్భంగా సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల ఎంపీ నివాసం వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉన్నత విద్యావంతుడు, పిలిస్తే పలికే నాయకుడు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులుగా వ్యవహరిస్తూ నిరుపేదల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసే డా: మల్లురవి మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, పెబ్బేరు మండల నాయకులు రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి, పెద్దమందడి మహేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం నుండి బయటపడిన విద్యార్థులు



స్కూల్ బస్సు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో బైక్లను ఢీకొన్న బస్సు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 14:** గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజా మండల పట్టణం నుండి సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో ప్రైవేట్ స్కూల్ బస్ స్కూల్ విద్యార్థులతో ఆయా గ్రామాలకు విద్యార్థులను వదలడానికి వెళుతున్న సమయంలో తెలంగాణ చౌరస్తాలో బైకుల పైకి దూసుకెళ్లిన నవభారత్ హై స్కూల్ బస్సు.స్కూల్ బస్సు బ్రేకులు ఫెయిల్ అవడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుంది.స్కూల్ విద్యార్థులకు పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు అక్కడున్నటువంటి ప్రజలు.అక్కడ ఉన్నటువంటి ప్రజలు మాట్లాడుతూ స్కూల్ బస్సు యొక్క బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో బైక్ల మీదకి వెళ్లడం జరిగింది.ఇదే ప్రమాదము ఎక్కడైనా జరిగింటే పిల్లల పరిస్థితి ఏంటి అని ఆవేదన చెందుతున్న ఐజ పట్టణ ప్రజలు ఇట్టి బస్సులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు టై బెల్టు పంపిణీ..



**దేవరకద్ర జులై 14 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బసవయ్య పల్లి, నాగారం, పాఠశాలలో విద్యార్థులకు సోమవారము టై బెల్ట్ పంపిణీ చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని ఎండి ఖదీర్ బోయ రవి నిత్యానంద స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోండి

- పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా ప్రహరీ కంచెను ఏర్పాటు చేయాలి

అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 14 (ప్రజా జ్యోతి):** అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో బి.సి కాలనీలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకొని,ప్రహరీ కంచెను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పృధ్వీరాజ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డిటిఎఫ్ అంబేద్కర్ యువజన సంఘం బుడగ జంగాల హక్కుల పోరాట సంఘాల వంటి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీసీ కాలనీలోని బుడగ జంగాలకు చెందిన పేద పిల్లల ఆందోళన కార్యక్రమాల ఫలితంగా గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో బుడగజంగల బి.సి కాలనిలో ఇటీవల నూతంగా ఎర్పాటు చేయబడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన దాదాపు 572 గజాల స్థలంలో కొంతమంది అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే పాఠశాల ప్రహరీ చుట్టూ కంచెనులి ఏర్పాటు చేసి,ఆ యొక్క పాఠశాల స్థలంను పరిరక్షించి పిల్లల చదువులు సజావుగా సాగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, మాజీ అధ్యక్షులు పోలప్ప,నాయకులు బ్యాగరి శ్రీహరి తల్వార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల జీవితాలతో చెలగటం ఆడుతున్న జోగులాంబ సెంటర్ ల్యాబ్

- ఐజ ల్యాబ్ అనుమతులను రద్దు చేయాలి
- గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కి వినతి పత్రం అందజేసిన
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 14:** అలంపూర్ నియోజకవర్గం ఐజా మండల కేంద్రంలో గర్భిణీ స్త్రీ జీవితాలతో చెలగాటమాడుతున్న జోగులాంబ సెంట్రల్ ల్యాబ్ అనుమతులను రద్దు చెయ్యాలి,ల్యాబ్ ను సీజ్ చేయాలని డిమాండ్ ఈ నెల 11వ తేదీ న గర్భిణీ స్త్రీని పెయిన్స్ రావడంతో ఆశ వర్కర్ సహాయంతో ఐజ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు ఈ విషయమే అక్కడ డాక్టర్లు ఉమ్మనీరు ఎలా ఉందో తెలుసుకోవడానికి స్కానింగ్ చేయాలని తెలుపగా గర్భిణీస్త్రీతో కుటుంబ సభ్యులు జోగులాంబ సెంట్రల్ ల్యాబ్ కి వెళ్లి స్కాన్ చేయించారు అందులో రిపోర్టు 3.4 ఉమ్మనీరు ఉన్నట్లు ఇచ్చారు. ఇస్కాన్ ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ చూసి ఉమ్మనీరు చాలా తక్కువగా ఉంది డెలివరీ చేయడం కష్టం అంటూ జిల్లా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేశారు గర్భిణీ స్త్రీని తీసుకొని కుటుంబ సభ్యులు ఆశ వర్కర్ తో కలిసి గద్వాల జిల్లా ప్రభుత్వ ఆస్పటల్ వెళ్లగా అక్కడ ఉన్నటువంటి ఓ డాక్టర్ స్కాన్ పరిశీలించి ఉమ్మనీరు తక్కువగా ఉంది అన్నారు. సీజరిన్ చేయవలసి వస్తుందని అబ్జర్వేషన్ లో పెట్టారు అనంతరం డాక్టర్ ఉమ్మనీరు విషయమై అనుమానముగా ఉంది మరొకసారి మీరు వెళ్లి క్రాంతి డయాగ్నస్టిక్ సెంటర్లో స్కాన్ చేయాలంటూ తెలిపారు. కుటుంబ సభ్యులు గర్భిణీ స్త్రీని తీసుకొని వెళ్లి స్కాన్ చేయించగా అక్కడ రిపోర్టులో 11.12 ఉమ్మనీరు ఉన్నట్లు రిపోర్టు ఇచ్చినారు.ఐజా జోగులాంబ సెంటర్ ల్యాబ్ తప్పుడు రిపోర్ట్ ఇవ్వగా అటు ల్యాబ్ ను అనుమతులను రద్దు చేయాలని వాటిపైన సమగ్రమైన విచారణ జరపాలని బాధ్యులపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జమ్మిచేడు కార్తీక్, హాలింపాష, బీరెల్లి దానయ్య, హరీష్, రాజు తదితరులు పాలుగోన్నారు.

## తక్షణ న్యాయమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావాలన్నది మా కృషి

జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జులై 14:** జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం నాడు నిర్వహించబడుతున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రజలకు న్యాయం అందించే దిశగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు.ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన 15 ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును సవివరంగా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్ లో సంప్రదించి బాధితులకు వేగవంతమైన న్యాయబద్ధమైన పరిష్కారాలను పరిశీలించేటట్లు చేయాలని అన్నారు.పౌరుల సమస్యలు ప్రాధాన్యతతో విని మర్యాదపూర్వకంగా స్పందించడం పోలీస్ శాఖ కర్తవ్యం. ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కార స్థితిని క్రమం తప్పకుండా సమీక్షిస్తున్నామని అన్నారు. అవసరమైతే రంగంలోకి వచ్చి పరిశీలించేందుకు మేము సైతం మా సిబ్బంది సిద్ధంగా ఉన్నాము అన్నారు. బాధితులకు త్వరిత న్యాయం అందించడమే మా లక్ష్యం.గ్రీవెన్స్ డే లో ప్రజలు నేరుగా తమ బాధలను పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని శీఘ్రంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదు దారులు బాధితులు పోలీస్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పిర్యాదు లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- ప్రజావాణికి 142 ఫిర్యాదులు



మహబూబ్ నగర్, జూలై 14 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 142 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో వివిధ అంశాలపై సూచనలు చేశారు. గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి ఆసక్తి ఉన్న వివిధ శాఖలలో పనిచేస్తున్న మాజీ వి అర్. ఓ లు,వి. అర్. ఏ లు వి. ఏ. ఓ లు వారు ఈ నెల 16 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలియ చేయాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా చేపట్టి వందకు వంద శాతం లక్ష్యాలను సాధించే దిశగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలు

**హైదరాబాద్ :** దేశంలో ఎన్నో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వీటిని లైఫ్‌లో ఒక్కసారైనా కూడా చూడాలని భావిస్తారు. అయితే ఒక్కో పుణ్యక్షేత్రానికి వెళ్లడానికి కష్టం. అన్నింటిని కూడా ఒక ట్రిప్‌లో పూర్తి చేయాలని అనుకుంటారు. ముఖ్యంగా ప్రముఖ పుణ్య క్షేత్రాలైన అయోధ్యతో పాటు దాని చుట్టూ ఉన్న ఆలయాలను సందర్శించాలని భావిస్తారు.అలాంటి వారికి ఐఆర్‌సీటీసీ బెస్ట్ ప్యాకేజీని అందిస్తోంది. ఈ ప్యాకేజీలో మొత్తం 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలను సందర్శించవచ్చు. ఈ యాత్ర జులై 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ టూర్‌లో అయోధ్యతో పాటు వారణాసి, ప్రయాగ్‌రాజ్, నాసిక్, రామేశ్వరం వరకు ఈ టూర్ ఉంటుంది. మొత్తం 150 మంది ప్రయాణికులతో భారత్ గౌరవ్ డీలక్స్ ఏసీ టూరిస్ట్ ట్రైన్‌లో యాత్రకు తీసుకెళ్తారు. ఈ యాత్రకు ఒక్కో ప్రయాణికుడి నుంచి

రూ.1,15,180 ఛార్జ్ చేస్తారు. ఈ ప్యాకేజీలో ఏసీ 3 టైర్‌లో హోటల్ గదుల్లో ట్రిపుల్ షేర్ అయితే రూ.1,15,180, డబుల్ షేర్ అయితే రూ.1,17,975, సింగిల్ షేర్ అయితే రూ.1,37,545 ఛార్జ్ చేస్తారు. అదే ఏసీ 2 టైర్ అయితే ట్రిపుల్ షేర్‌లో రూ.1,37,325, డబుల్ షేర్ రూ.1,40,120, సింగిల్ షేర్ అయితే